| కొరింథీ రెండవ పత్రిక-4వ అధ్యాయము | | 2nd Corinthians 4 |
|---|---|---|
| .కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణింపబడిన వారమై అధైర్యపడము. అయితే కుయుక్తిగా నడుచు కొనకయు, | 1 | Therefore seeing we have this ministry, as we have received mercy, we faint not; |
| దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు సత్యమును ప్రత్యక్షపరచుటవలన ప్రతి మనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే దేవుని సముఖమందు మెప్పించుకొనుచు, అవమాన కరమైన రహస్యకార్యములనువిసర్జించి యున్నాము. | 2 | But have renounced the hidden things of dishonesty, not walking in craftiness, nor handling the word of God deceitfully; but by manifestation of the truth commending ourselves to every man's conscience in the sight of God. |
| మా సువార్త మరుగు చేయబడిన యెడల నశించు చున్నవారి విషయములోనే మరుగు చేయబడి యున్నది. | 3 | But if our gospel be hid, it is hid to them that are lost: |
| దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్ర ములకు గ్రుడ్డితనము కలుగజేసెను. | 4 | In whom the god of this **world** hath blinded the minds of them which believe not, lest the light of the glorious gospel of Christ, who is the image of God, should shine unto them. |
| - "అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక " అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును యేసుక్రీస్తు నందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. | 5 | For we preach **not** ourselves, but Christ Jesus the Lord; and ourselves your servants for Jesus' sake. **1st Cor 3:21** |
| గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తుయేసుని గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించు చున్నాము. | 6 | For God, who commanded the light to shine out of darkness, hath shined in our hearts, to give the light of the knowledge of the glory of God in the face of Jesus Christ. |
| అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు. | 7 | But we have this treasure in earthen vessels, that the excellency of the **power** may be of God, and not of us. **1st Cor 2:5, 1st Peter 1:5** |
| ఎటుబోయినను శ్రమ పడుచున్నను ఇరికింపబడువారము కాము అపాయము లోనున్నను కేవలము ఉపాయము లేనివారము కాము తరుమబడుచున్నను | 8 | We are troubled on every side, yet not distressed; we are perplexed, but not in despair; |
| దిక్కులేనివారము కాము పడద్రోయ బడినను నశించు వారము కాము. | 9 | Persecuted, but not forsaken; cast down, but not destroyed; |
| యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచ బడుటకై, యేసు యొక్క మరణానుభవమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము. | 10 | Always bearing about in the body the dying of the Lord Jesus, that the life also of Jesus might be made manifest in our body. |
| ఏలయనగా, యేసు యొక్క జీవము కూడా మా మర్త్య శరీరమందు ప్రత్యక్షపరచ బడినట్లు సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింప బడుచున్నాము. | 11 | For we which live are alway **delivered** unto death for Jesus' sake, that the life also of Jesus might be made manifest in our mortal flesh.**Psa 44:22, Rom 8:36, 1st Cor 4:9** |
| కావున మాలో మరణమును మీలో జీవమును కార్య సాధకమగుచున్నవి. | 12 | So then death worketh in us, but life in you. |
| కృప ఎక్కువమంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింపజేయులాగున సమస్తమైనవి మీ కొరకై యున్నవి. | 13 | We having the same spirit of faith, according as it is written, I believed, and therefore have I spoken; we also believe, and therefore speak;**Psa 116:10** |
| కాగా, విశ్వసించితిని గనుక మాటలాడితిని అని వ్రాయబడిన ప్రకారము అట్టి విశ్వాసముతో కూడిన ఆత్మ గలవారమై, | 14 | Knowing that he which raised up the Lord Jesus shall raise up us also by Jesus, and shall present us with you. |
| ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మమ్మును కూడ లేపి, మీతో కూడ తన యెదుట నిలువబెట్టునని యెరిగి, మేమును విశ్వసించుచున్నాము గనుక మాటలాడుచున్నాము. | 15 | For all things are for your sakes, that the abundant grace might through the thanksgiving of many redound to the glory of God. |
| కావున మేము అధైర్యపడము మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు | 16 | For which cause we faint not; but though our outward man perish, yet the inward man is renewed day by day. |
| మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము | 17 | For our light affliction, which is but for a moment, worketh for us a far more exceeding and eternal weight of glory; |

| | | |
|---|---|---|
| గనుక క్షణ మాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు. | 18 | While we look not at the things which are seen, but at the things which are not seen: for the things which are seen are temporal; but the things which are not seen are eternal. |